ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -208 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 25 మే 2025

## వికసిత్ భారత్ సాకారంతో

# స్వర్ణాంధ్ర లక్ష్యం

**వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్ర సాధించే లక్ష్యం**

**అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి**

**175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు**

**డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్,ఎఐ టెక్నాలజీలను వినియోగం**

**నీతి ఆయోగ్ సమావేశంలో ప్రజెంటేషన్‌తో వివరించిన సిఎం చంద్రబాబు**



**న్యూఢిల్లీ,మే మే 24, ఆంధ్ర ప్రగతి** ఎపిని అభివృద్ధి పథంలో ముందు నిలిపేలా...2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాం ధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు. పహల్గాం మిగతాది 2లో...

## కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా

# పనిచేయాలి

- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు

**న్యూఢిల్లీ,మే 24, ఆంధ్ర ప్రగతి** కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి




రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్‌కి సంబంధించిమిగతాది 2లో...



# ఘాట్ రోడ్డులో ఘోర ప్రమాదం

- లారీ,కారు ఢీకొని నలుగురు మృతి

**కడపమే 24, ఆంధ్ర ప్రగతి** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.మిగతా 2లో...

## కేరళను తాకిన

# రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం



**తిరువనంతపురం,మే 24, ఆంధ్ర ప్రగతి** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకా యి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు

మిగతాది 2లో...

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

- గత ప్రభుత్వం ఛీత్కారాలను అప్పుడే మరిచారా
- సినీ పరిశ్రమ తీరుపై డిప్యూటి సిఎం పవన్ ప్రశ్నలు

**అమరావతి,మే 24, ఆంధ్ర ప్రగతి** తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. కూటమి



ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని.. మిగతాది 2లో...

## మరోమారు దేశంలో

# కరోనా డేంజర్ బెల్స్

- పలు రాష్ట్రాల్లో నమోదవుతున్న కేసులు



**న్యూఢిల్లీ,మే 24, ఆంధ్ర ప్రగతి** కరోనా వైరస్ పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందన్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి ఢిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వా లు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తు న్నామని తెలిపింది.

ఢిల్లీలో కేసులతో అక్కడి భాజపా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించి ంది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను పొందుపర్చాలని ఆదేశించింది.మిగతా2లో...



# మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

- కుమారస్వామికి సిఎం రేవంత్ వినతి

**/న్యూఢిల్లీమే 24, ఆంధ్ర ప్రగతి** :హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీ-వల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులుమిగతాది 2లో...

## మా పార్టీలో అంతర్గత

# ప్రజాస్వామ్యం



### కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్

- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు

**హైదరాబాద్,మే 24, ఆంధ్ర ప్రగతి** పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులుమిగతాది 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## ఘాట్ రోడ్డులో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద శబ్ధంతో ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి వాహనాల వద్దకు పరుగులు తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ ఢీకొనడంతో కారులో ఉన్నవారు అందులోకి చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి వారిని కారులో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు బద్వేల్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. బెంగళూరు నుంచి కారులో బద్వేల్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ ఢిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, ఢిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

## మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫి-÷-టటె-డ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రదాడిని ఖండిస్తూ.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్,ఎఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం కొనసాగుతోంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరైన గవర్నర్‌లు, సీఎంతో ప్రధాని మాట్లాడారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివేదిక ఇచ్చారు.దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే వివిధ అంశాలను తన ప్రజెంటేషన్‌లో చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజెంటేషన్‌లో ఏపీ సీఎం ప్రస్తావించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు చంద్రబాబు వివరించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్టు-ప్రజెంటేషన్‌లో వివరించారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో తెలిపారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఒప్పందం.. కర్నూలులో డ్రోన్ సిటీ- ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు బిడ్డల నిబంధన రద్దు చేసినట్టు ప్రజెంటేషన్‌లో సీఎం వివరించారు. మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు- సీఎం వెల్లడించారు. ప్రతి జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, రాష్ట్ర పురోగతిని కొలిచేందుకు 523 కీలక సూచికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్‌ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. పీ4 మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని.. అర్బన్ రూరల్ సినర్జీ మోడల్ లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తన ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. సీఎం ప్రజెంటేషన్‌లో వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని ప్రధాని సూచించారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తాయి.

## కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ- తాగుతూ చర్చిస్తున్న ఫోటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ-వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు- అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు- పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## మరోమారు దేశంలో కరోనా డేంజర్ బెల్స్

(మొదటి పేజీ తరువాయి)

వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు- ఇమ్యూనిటీ- తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. కొవిడ్ కొత్త వేరియంట్లు భారత్‌లో గుర్తించినట్లు- ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో బయట పడగా.. ఎల్‌ఎఫ్.7కు సంబంధించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు- చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు.అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

## నేను మారలేదు నువ్వే మారిపోయావు.!

**-మాజీ ఎంపి విజయ సాయి రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 24:నేను మారను, నా వ్యక్తిత్వం ఎప్పుడూ ఇలాగే ఉంటుంది. నువ్వే పదవి వచ్చాక మారిపోయావు!మూడు దశాబ్దాలుగా రాజశేఖర్ రెడ్డి కుటుంబం తో అనుబంధం ఉంది. పెళ్ళి చేసుకున్న వారే విడిపోతున్నారు, మాది రాజకీయ బంధం, ఇందులో ఆశ్చర్యం ఏముంది?ప్రలోభాలకు లొంగను, ఎవ్వరికీ భయపడను, విశ్వసనీయత కోల్పోయే తత్వం కాదు.మద్యం కేసు సిట్ చూస్తోంది. కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి. భవిష్యత్ లో ఇంకా వివరాలు చెప్పాల్సి వస్తే చెబుతానేమో! భక్తి ఇప్పుడూ ఉంది అప్పుడూ ఉంది. కాకపోతే గతంలో మా నాయకుడి మీద ఉండేది. ఇప్పుడు దేవుడి మీద మాత్రమే ఉంది. ఆయనకు ఇంకా నాగురించి ఏమి తెలియదు. నేను ఎవ్వరి ప్రలోభాలకు లొంగే రకం కాదు.ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను. ఎన్నో బాధలు పడ్డాను. అయినా అక్కడ ఉంటే నా బాధలు తగ్గవని అర్థమైంది. అందులోంచి తప్పుకున్నాను. ప్రశాంతంగా హాయిగా వున్నాను.

## వంశీ రెండ్రోజుల కస్టడీ పూర్తి



**విజయవాడమే 24, ఆంధ్ర ప్రగతి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రెండు రోజుల కస్టడీ పూర్తి అయ్యింది.. రెండు రోజుల పాటు నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో వంశీని కంకిపా డు పోలీసులు ప్రశ్నించారు.. నకిలీ పట్టాల వ్యవహారంపై వంశీ నుంచి వివరాలు సేకరిం చారు. అయితే, రాత్రి కంకిపాడు పోలీస్ స్టేషన్ లోనే ఉన్న వల్లభనేని వంశీ అస్వస్థతకు గురికావడం.. ఆస్పత్రికి తరలించడం.. ఆ తర్వాత మళ్లీ పీఎస్‌కు తీసుకొచ్చి ప్రశ్నించడం జరగగా.. మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఇక, రెండు రోజుల కస్టడీ కూడా పూర్తి కావడంతో.. కంకిపాడు పోలీస్ స్టేషన్ నుంచివంశీని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు కంకిపాడు పోలీసులు. వంశీకి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు ముగిసిన తర్వాత తిరిగి విజయవాడ సబ్ జైలుకు తరలి ంచనున్నారు. అయితే గత రాత్రి కంకిపాడు పీఎస్‌లో వల్లభనేని వంశీ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అప్రమ త్తమైన పోలీసులు కంకిపాడు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలిం చారు. విష యం తెలుసుకున్న వంశీ సతీమణి పంకజశ్రీ కంకిపా డు ప్రభు త్వ ఆసుపత్రికి చేరుకున్నారు. కృష్ణా జిల్లా వైసీపీ అధ్య క్షుడు మాజీ మంత్రి పేర్ని నాని సైతం ఆసుపత్రికి వచ్చారు. ఆసు పత్రిలో వంశీకి చికిత్స అందించారు.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో కంకిపాడు పోలీస్ కస్టడీ లో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. వంశీ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు.. మెరుగైన వైద్యం కోసం వంశీని ఎయిమ్స్ కి తరలించాలని పేర్ని నాని ఆసహనం వ్యక్తం చేశారు. కాగా, కంకిపాడు ఆస్పత్రి నుంచి పీఎస్‌కు తరలించి.. ఇక, రెండు రోజుల కస్టడీ ముగియడంతో.. విజయవాడ ఆస్పత్రికి తరలించారు పోలీసులు.

## ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

(మొదటి పేజీ తరువాయి)



ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పా-టై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటు-లను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచి పోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు-, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు.అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలుగు సినిమాకి చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను కూడా తగిన విధంగానే స్వీకరించాలని నిర్ణయించుకున్నారని పేర్కొంది.

## కేరళను తాకిన రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

కేరళను తాకా యని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తు న్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతు పవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు- ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 25 మే 2025

# విద్యావకాశాలను మైనారిటీ ఉర్దూ విద్యార్థులు అందిపుచ్చుకోవాలి.

-విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యం. -ఉర్దూ భాష అభివృద్ధి కి ఎల్లప్పుడూ తొడ్పాటు అందిస్తాము.
-డీ ఎస్ సి ఉర్దూ మెటీరియల్ పంపిణీ చేసిన టి. డీ. పి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:**
మైనారిటీల విద్యాభివృద్ధి కేంద్రం( సి ఈ డి ఎం) తయారుచేసిన డి ఎస్ సి ఉర్దూ మెటీరియల్ను స్థానిక ఎన్ టి. ఆర్. ఫంక్షన్ హాల్ లో జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన 150 మంది ఉర్దూ అభ్యర్థులకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, యువకులకు మార్గదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అభ్యర్థులకు పంపిణీ చేశారు. జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సి. అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఇతర అతిథులు గా జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ కొ ఆర్డినేటర్ ఫజ్లులూర్ రెహమాన్, ప్రముఖ బహు బాష కవి సత్తార్ ఫైజి, ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు అంజద్ బాష సిద్దిఖి, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రసిడెంట్ కే. జి. ఖాజ హూసెన్, రాష్ట్ర కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్, అధ్యక్షురాలు షమీంబాను, తదితరులు పాల్గొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మీద వ్రాసిన కవితల ను సత్తార్ ఫైజి చదివి వినిపించారు. హాజరైన వారు ఉల్లాసము గా, ఉత్సాహం గా విన్నారు.
ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులకు, ఉర్దూ భాష అభివృద్ధి కి, జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ కు ఎల్లప్పుడూ తొడ్పాటు అందిస్తూ,ఉర్దూ అభ్యర్థులు డీ. ఎస్. సి లో మంచి ర్యాంకులు సాధించటకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ ఫారూఖ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ అభ్యర్థుల కు ఉచిత మెటిరియల్ పంపింపిని చేయుటకు చర్యలు తీసుకుడం తొ ఉర్దూ అభ్యర్థుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.అంజద్ భాషా సిద్ధిఖి, ప్రముఖ అడ్వకేట్ ఖలీల్ మాట్లాడుతూ యువకులకు మార్గదర్శి గా ఉంటూ రాజకీయం లో రానిస్తున్న ఎన్. ఎమ్. డీ ఫిరోజ్ కు రాజకీయం లో మంచి భవిష్యత్తు ఉంటుందని, రాజకీయ ఉన్నత పదవులు పొందాలని మనస్పూర్తిగా కొరుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎన్. ఎమ్. డీ ఫిరొజ్ మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యం అవుతుందని, సమాజంలో ఏ రంగంలో రాణించాలన్నా విద్య అవసరం, ఆవశ్యకత ఎంతో ముఖ్యమని అన్నారు. డి ఎస్ సి అభ్యర్థులు చదువును ఇష్టపడాలని, విజయం సాధించడానికి దృఢ సంకల్పంతో కష్టపడి ఫైరొజ్ సూచించారు ఉర్దూ విద్యార్థులకు విద్యా పరం గా జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో చేస్తున్న అబ్దుల్ అజీజ్, అధ్యాపకులు బృందం ల కృషి ని కొనియాడారు.
తదనంతరం జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన అభ్యర్థుల కు ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీదుగా ఉచిత ఉర్దూ డీ. ఎస్. సి మెటీరియల్ ను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో టి. డీ. పి నాయకుడు భీమ్ శంకర్, తోట రామయ్య పెద్దా సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు మరచి ప్రజలపై భారాలు మోపడం దారుణం

**ఆంధ్ర ప్రగతి డోన్ మే 24:**
ఇచ్చిన హామీలు మరచి ప్రజలపై భారాలు మోపడం దారుణమని మున్సిపల్ పట్టణాలలో 20% ఆస్తి (ఇంటి) పన్నులు పెంచుతూ తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం ఉపసంహరించాలని సిపిఎం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
శనివారం స్థానిక కొండపేటలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు టి.శివరాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరాలకు సంబంధించి పట్టణాలలో ఇంటి పన్ను 20% పెంచుతూ గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.దీని వలన పట్టణ ప్రజలపై అదనపు బారం పడుతుందని ఎన్నికలలో తెలుగుదేశం కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని,పన్నులు పెంచబోమని హామీలు ఇచ్చారని మేనిఫెస్టోలో కూడా పెట్టారన్నారు. ఇప్పుడు ఇచ్చిన మాట తప్పి మరో 20 శాతం ఇంటి పన్నులు పెంచుతూ రీ సర్వే చేయించి 463 కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రజలపై మోపడానికి ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గం అన్నారు.గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి చట్ట సవరణ చేసి జీవో 198 విడుదల చేసిందని గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తూ ఇంటి పన్నులు పెంచుతున్నదన్నారు. ఇప్పటికే ప్రతి సంవత్సరం 15% పన్నులు పెరుగుతున్నాయని గత ఐదు సంవత్సరాలలో సుమారు 100% పన్ను పెరిగిందని ఇది ఇంటి యజమానుల మీదనే కాకుండా అద్దెదారులపైన కూడా పరోక్ష ప్రభావం పడుతుందన్నారు.కరెంటు చార్జీలు,రిజిస్ట్రేషన్ చార్జీలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాలు పట్టణాలలో పౌర సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టకుండా పన్నుల పెంపుపై దృష్టి పెట్టడం తగదన్నారు.అధికారంలోకి వస్తే లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వాలంటరీలను తొలగించబోమని వారి వేతనాలను 10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని తీరా అధికారంలోకి వచ్చాక వాలంటరీలను తొలగించారని మునుపు ఎన్నడూ ఏ ప్రభుత్వం చేయనంత దుర్మార్గంగా వివోఏ లను స్కీమ్ వర్కర్లను ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తూ వారి కుటుంబాలను ఈ ప్రభుత్వం రోడ్డు పాలు చేస్తున్నదని బియ్యం వాహనాలను రద్దు చేయడంతో వాటిపై ఆధారపడిన దాదాపు 20,000 మంది వాహన డ్రైవర్లు హెల్పర్ల ఉపాధి అంధకారమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజలకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు మారాలని హామీ ఇచ్చిన విధంగా ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని పెంచిన ఇంటి పన్నుల జీవోను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ప్రజలను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పట్టడం ఖాయమని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి.కొండయ్య,నాయకులు ఏవి.భాస్కర్ రెడ్డి,బి.నాగమద్దయ్య ఎస్.ఎ.చిన్న రెహమాన్, ధనుంజయ గౌడు తదితరులు పాల్గొన్నారు.




# మహానాడు 2025 ను జయప్రదం చేయండి.

-నంద్యాల నియోజకవర్గ మహానాడు అబ్జర్వర్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:** కడపలో ఈనెల 27 , 28 , 29 లలో జరుగు టిడిపి మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నంద్యాల నియోజకవర్గ మహానాడు అబ్జర్వర్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారితో భేటీ అయి పలు అంశాలపై వారి ఇరువురు చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా అబ్జర్వర్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు 2025 ను జయప్రదం చేయాలని వార్డ్ ఇన్చార్జ్ లకు , టిడిపి నాయకులకు తెలియజేశారు . 27 , 28 ప్రతినిధుల సభ ఉంటుందని అలాగే ఆ సభలో తీర్మానాలు కూడా చేస్తారన్నారు. 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచిభారీ బహిరంగ సభ ఉంటుందని ఈ సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్త సూర్యకేంద్ర సిద్ధాంతకర్త శ్రీ నికోలాస్ కోపర్నికస్ సేవలు చిరస్మరణీయం.

-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ మే 24:** మే 24 న ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త నికోలాస్ కోపర్నికస్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణంలో సామాజిక వేత్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో సూర్యకేంద్ర సిద్ధాంతకర్త శ్రీ నికోలాస్ కోపర్నికస్ గారి వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.నికోలాస్ కోపర్నికస్ ఫిబ్రవరి 19 -1473 జన్మించారు. మధ్యయుగానికి చెందిన ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త. శాస్త్రీయంగా సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని నిరూపిస్తూ సిద్ధాంతీకరించాడు. సూర్యకేంద్ర సిద్ధాంతాల నమూనాలను, సిద్ధాంతాలను, ప్రతిపాదించారు. గ్రహాలకదలికలు ఆధారముగా గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయని మొట్టమొదట నిరూపించింది ఇతనే.భూమి తన అక్షము పైనే తిరుగుతుందని అందువాల్లే రాత్రి పగలూ ఏర్పడుతున్నాయని తెలిపాడు. భూభ్రమణ, పరిభ్రమణాల వల్లే శీతోష్ణ స్థితులు, ఋతువులు మారుతున్నాయని గ్రహించి తెలియజేశారు.అప్పట్లో ఇతని పరిశోధనలని వ్యతిరేకించారు. అయిన వెనుకంజ వెయ్యకుండా పరిశోధనలు ఆపకుండ చివరి వరకు పరిశోధనలు చేసిన మహనీయులు కోపర్నికస్ 1543 మే 24 న కోపర్నికస్ కన్ను మూశాడు. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని విద్యార్థులందరూ శాస్త్రవేత్తలను అనుసరించి మంచి మంచి ప్రయోగాలు చేసి దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# రామకథ సకల జీవులను తరింపచేస్తుంది.

-డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.

**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు మే 24:**



శ్రీరాముని దివ్యమైన గుణాలను వినిన, గానంచేసిన సకల జీవులకు సద్గతి ప్రాప్తిస్తుందని, రామకథను ఎన్ని సార్లువిన్నా, ఎన్నిసార్లు చదివినా ఇంకా తెలుసుకోవాలనే కాంక్ష కలుగడానికి శ్రీరాముడిలో ఉన్న ధర్మనిష్టనే కారణమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి ద్దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మిడుతూరు మండలం, కలమందలపాడు గ్రామంలోని శివాలయం నందు గత ఐదురోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చనలు నిర్వహించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై తెలుగు కల్లం సాహితీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి చేసిన సంగీతోపన్యాసాలు భక్తులను పరవసింపచేశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు తేజేశ్వరరెడ్డి, రామేశ్వరరెడ్డి, పూజారి మహేశ్, వెంకటేశ్వర్లు, ఎల్ నాగన్న, బాబు, శ్రీనివాసులు, నాగార్జునతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 20% ఆస్తి పన్ను పెంపు కోసం చేపట్టిన భవన కొలతల రీసర్వే వెంటనే నిలుపుదల చేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:** ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా భవన నిర్మాణ ( ఇంటి) విస్తీర్ణ కొలతలు తక్కువగా ఉన్నాయని సాకుతో అన్ని పట్టణాలు నగరాలలోని నివాస వాణిజ్య భవనాల రీసర్వే పేరా ప్రతి ఇంటి కొలతలు తీసుకోవాలని నిర్ణయించింది. 2025 జూన్ 15వ తేదీ లోపు ప్రతి ఇంటి కొలతలు సేకరించి ఆస్తి పన్ను కనీసం 20 శాతం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇది పూర్తిగా నియంతృత్వ చర్య రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం పూర్తిగా అప్రజ స్వామి కం చట్ట వ్యతిరేకమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసురత్నం, సిపిఎం పార్టీ నంద్యాల పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ, మహమ్మద్ గౌస్, వెంకటలింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు, మండల కార్యదర్శి వి. బాలవెంకట్ అన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 463 కోట్ల రూపాయల భారం ప్రజలపై వేనున్నారు ప్రతి ఇంటిని వాణిజ్య భవనాల కొలతలకు బృందాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమైన చర్యని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల వల్ల ఆస్తి పన్ను పెంపు ప్రభావం ప్రతిభన ఆస్తి పన్ను ప్రస్తుత ఆస్తి పన్నుపై ఈ ఏడాది కనీసం 20 శాతం పెరుగుతుంది ఇది కాక మరో 15% శాతం ప్రతి ఏడాది ఆస్తి పన్ను పెంచే విధానం కొనసాగుతుంది. ఇంటి ప్లాన్ పది శాతం పైన ఉల్లంఘించి ఇల్లు నిర్మిస్తే అదనంగా 50% పెనాల్టీ విధిస్తారు. ఇంటికి ప్లాన్ లేకపోయినా లేదా ప్లాన్ ఉండి అదనపు అంతస్తు వేసిన దానికి అదనంగా మరో 100% ఆస్తి పన్ను పెనాల్టీ వేస్తారు. ఇంటిలో కొద్ది భాగంలో చిన్న షాప్ పెట్టుకుంటే దానిని వాణిజ్య భవనంగా మార్చి ఆస్తి పన్ను రెండు పెంచుతారు. నివాస ఇంటిని ఆఫీస్ కొరకు అద్దెకిస్తే దానిని వాణిజ్య భవనంగా మార్చి ఆస్తి పన్ను రెండున్నర రెట్లు పెంచి విధిస్తారు . ఇంత దారుణంగా ఆస్తి పన్ను పెంచడం సరైనది కాదు. అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి మేం అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది 15% ఆస్తి పన్ను పెంచే నిబంధనను రద్దు చేస్తామని వాగ్దానం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ ఆదేశాలతో గత వైసిపి తీసుకువచ్చిన విలువ ఆధారిత ఆస్తి పన్ను సమీక్షించి ప్రజలపై ఆస్తి పన్ను భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్నది. ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా ప్రజలపై రీ సర్వే పేరు అదనంగా 20% పెనాల్టీగా ఆస్తి పన్ను విధించడం ప్రజలను వంచించడమే తక్షణమే ఆస్తి పన్ను పెంపు కొరకు చేపట్టిన భవన కొలతల రీ సర్వే వెంటనే నిలుపుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం తన బడ్జెట్ నుండి పట్టణ స్థానిక సంస్థలకు తలసరి గ్రాంటు అభివృద్ధి నిధులు ఏడాదికి 1000 కోట్లు ఇవ్వాలి. ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలపై అదనంగా ఆస్తి పని భారం మోపుతుంది. కానీ అదాని గంగవరం పోర్టుకి ఏడాదికి 50 కోట్లు ఆస్తి పన్ను రాయితీ ప్రభుత్వం ఇస్తున్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఏ ఒక్కటి కూడా ఆస్తి పన్ను చెల్లించడం లేదు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను పెంచడానికి పెనాల్టీలు విధించడానికి భవనాల రీ సర్వే వెంటనే ఆపాలని ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆస్తి పన్నును తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:**
జిల్లాలో మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి జరపాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మలవిసర్జన రహిత గ్రామాలు, పారిశుద్ధ్యం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ శివారెడ్డి, డిపిఆర్సి కోఆర్డినేటర్ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓడిఎఫ్ ప్లస్ కింద చేపట్టి పెండింగ్లో ఉన్న 62 గ్రామాలను మల్ల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేయించి వాటి వినియోగానికి చర్యలు తీసుకునేలా ఈఓఆర్డిలు, ఎంపిడిఓలకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రతి కుటుంబం నిర్మించుకున్న మరుగుదొడ్డిని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేట్ చేసిన తాగునీటి సరఫరా, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై సమీక్షించి ఎప్పటికప్పుడు పిఆర్ వన్ యాప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు గ్రామాల్లో ఉన్న చెత్తకుప్పలను పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ప్రభుత్వ/ప్రైవేటు సంస్థల ఆవరణలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలతో పాటు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల వివరాలు సేకరించడంతో పాటు వాటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అన్ని వ్యాధుల వ్యాప్తికి పరిసరాల అపరిశుభ్రత కారణమని వీటి నివారణకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ముమ్మర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# గో అక్రమ రవాణా హత్యలపై ఉన్న నిషేధ చట్టాన్ని అమలు జరపాలి.



**కర్నూలు, ఆంధ్ర ప్రగతి మే 24:**
రాబోయే రోజుల్లో బక్రీద్ సందర్భంగా కర్నూల్ నగరంలోని జరగబోయే గో అక్రమ రవాణా హత్యలపై ఉన్న నిషేధ చట్టాన్ని అమలు జరపాలని నగరంలో ఉన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష కి, జిల్లా పోలీసు అధికారి ఎస్పీ కార్యాలయానికి, జిల్లా సబ్ డివిజన్ పోలీస్ అధికారి డిఎస్పీ కార్యాలయానికి, జిల్లా రవాణా శాఖ అధికారికి శాంత కుమారి, జిల్లా పశు వైద్య అధికారి వసంత కుమార్, జిల్లా ఆహార మరియు భద్రత అధికారి రాజగోపాల్, 1 టౌన్ సిఐ, 2 టౌన్ సిఐ, 3 టౌన్ సిఐ, 4 టౌన్ సిఐ, తాలూకా సిఐ, రూరల్ సిఐ, నగరంలో ఉన్న ఉన్నతాధికారులను కలిసి టిసి మద్దిలేటి విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు, ఈపూరి నాగరాజు జిల్లా కార్యదర్శి, బెస్త పరశురాముడు జిల్లా గోరక్ష ప్రముఖ్, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు, గూడూరు గిరిబాబు జిల్లా సహకారదర్శి, నీలి నరసింహ విభాగ్ విశేష సంపర్క ప్రముఖ, తిమ్మారెడ్డి, సాయినాథ్, కరణం సుధాకర్, రాజేంద్రప్రసాద్, చైతన్య విశ్వ హిందూ పరిషత్ బృందం గోవధ చట్టాలను కఠినంగా అమలు పరచాలని ఉన్నతాధికారులకు మెమొరాండం అందజేస్తూ కోరడమైనది.

# జిల్లాలో గిరిజనులకు దర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పక్కాగా అమలవ్వాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేయాలి**

**జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:**
గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ – 2025 పథకాన్ని పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంత సముదాయాల్లో సురక్షిత గృహనిర్మాణం, శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, పోషకాహారానికి మెరుగైన ప్రాప్యత, విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగ ప్రచారం, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ వంటి రంగాలపై విస్తృత పరిషత్ విస్తృత ప్రచారం కల్పిస్తూ సంబంధిత అంశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే సందర్భంలో జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను, ఎమ్మార్వో తదితరులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా గిరిజన ప్రాంతాల్లో సామాజిక-ఆర్థిక అభివృద్ధికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదక కార్యక్రమం తాత్కాలిక రద్దు

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల పోలీసు కార్యాలయంలో రేపు జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమము"ను కొన్ని అనివార్య కారణాలవల్ల తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమమునకు రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం( జూన్ 2 వ తేది ) నుండి జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# మున్సిపల్ కార్మికులను కేటగిరీల ప్రకారం జీతాలను పెంచాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:** రాష్ట్ర వ్యాప్తంగా నాన్ పి హెచ్ వర్కర్స్ కి సంబంధించి కేటగిరీల వారీగా డిటెయిల్స్ సేకరించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్లకు తెలియజేయడం జరిగిందని వెంటనే కార్మికులు వస్తారో వెంటనే ప్రభుత్వానికి నివేదికను ఇవ్వాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ కే మహమ్మద్ గౌస్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి, యూనియన్ కార్యదర్శి రంగనాథ్, యూనియన్ సీనియర్ నాయకులు రామకృష్ణ ఆదాము, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న లు మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వెహికల్ డ్రైవర్ లకు సంబంధించి 1) హెవీ వెహికిల్ 2) మీడియమ్ 3) లైట్ వెహికిల్ వారీగా కూడా వివరాలు సేకరించాలి, అలాగే వాల్వ్ ఆపరేటర్లు, టర్న్ కాక్, పంపు ఆపరేటర్స్, బోర్ మెకానిక్, ఫంక్చరింగ్, ఫెయింటర్, ఫిల్టర్ బెడ్ ఆపరేటర్, హెల్పర్, లీక్ వర్కర్, బోర్వెల్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్, ల్యాబ్ టెక్నీషియన్,ఎలక్ట్రీషియన్, స్ట్రీట్ లైటింగ్ వర్కర్, లైన్మెన్, ఆటో క్యాడ్ ఆపరేటర్ టౌన్ ప్లానింగ్, ఏంక్రోస్మెంట్, టాస్కఫోర్స్, వాటర్ మ్యాన్ మరియు పార్కుల్లో శానిటరీ వర్క్ నిర్వహిస్తున్న వర్కర్స్ వివరాలతో పాటు ఎన్ని సంవత్సరాలుగా ఈ విధులు నిర్వహిస్తున్నారు? అదే విధంగా హెల్పర్ , అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్, సెక్యూరిటీ గార్డ్స్ తదితర విధులు నిర్వహిస్తున్న వారు ఎన్ని ఏళ్లుగా ఈ విధులు నిర్వహిస్తున్నారు? అనే వివరాలు కూడా సేకరించాలని కోరారు. అన్ని రకాల వివరాలను పూర్తిగా సేకరించి సమగ్రంగా అధికారులు చర్చించి ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# మున్సిపల్ పట్టణాలలో20% ఇంటి పన్ను లు తెచ్చిన జీవోలు రద్దు చేయాలి




**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు మే 24:**
పట్టణాలలో పెంచిన ఆస్తి (ఇంటి) పన్ను తగ్గించాలి. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం రద్దు చేయాలని, మరో 20 శాతం ఇంటి పనులు పెంచుతూ తెచ్చిన జీఓ ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ కోరారు.

శనివారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్నపించిన 15% కాకుండా మరో 20 శాతం ఇంటి పన్నులు పెంచుతూ తెచ్చిన విధానాన్ని రద్దు చేయాలని జీవో కాపీలు దత్తం చేయడం జరిగింది . ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్ అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఏ. రణధీర్ మాట్లాడుతూ 2025%-%26 సంవత్సరాలకు సంబంధించి పట్టణాలలో ఆస్తి పన్ను గత సంవత్సరంతో పోలిస్తే 15%, 2020-21 సంవత్సరాలతో పోల్చితే 30% పన్ను పెంచుతూ, గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీనివలన 320 కోట్ల రూపాయల భారం పట్టణ ప్రజలపై పడుతుంది. ఎన్నికలలో కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాట తప్పింది. మరో 20 శాతం ఇంటి పన్నులు పెంచుతూ రీ సర్వే చేయించి 463 కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రజలపై వేయడానికి ఆదేశాలు జారీ చేశారు.గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి చట్ట సవరణ చేసింది. జీవో 198 విడుదల చేసింది. గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తూ ఇంటి పన్నులు పెంచింది. గత ఐదు సంవత్సరాల్లో సుమారు 100% పన్ను పెరిగింది. ఇది ఇంటి యజమానుల మీదే కాకుండా అద్దెదారులపైన పరోక్ష ప్రభావం పడుతుంది. పట్టణాలలో పౌర సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు పన్నుల పెంపుపై దృష్టి పెట్టడం తగదు. హామీ ఇచ్చిన విధంగా ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలి. పెంచిన ఇంటి పన్నును ఉపసంహరించాలి. పెంచిన పన్నుకు వ్యతిరేకంగా పట్టణ ప్రజలు సంఘటితంగా ప్రతిఘటించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు వీరన్న, నాయకులు పాల శివుడు, తుమ్మలూరు శివకుమార్, మల్లయ్య, నాగేశ్వరరావు, రవి,విజయ్, వలి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యస్థను కొనసాగించాలి.

**-వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా స్పోక్ పర్సన్, మాజీ కౌన్సిలర్ అనీల్ అమృత రాజ్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:**మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలుచేస్తున్న ఇంటింటికి రేషన్ పంపినీ వ్యస్థను కూటమి ప్రభుత్వం ఈనెల నుండి రద్దు చేయడం తెలిసిందే. అయితే పేదప్రజలకు ఇంటింటికి రేషన్ అందించే పథకాన్ని కొనసాగించాలని, ప్రభుత్వం పునఃపరిశీలించాలని నంద్యాల జిల్లా స్పోక్ పర్సన్, మాజీ కౌన్సిలర్ అనీల్ అమృతరాజ్ కోరారు. ఈ మేరకు స్థానిక వై ఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎండీయు వ్యస్థను కొన సాగించాలని కోరుతూ ఎండీయులకు మద్దతు తెలియజేస్తూ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. నంద్యాల వై యస్ ఆర్ సి పి జిల్లా స్పోక్ పర్సన్, మాజీ కౌన్సిలర్ అనీల్ అమృతరాజ్ మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత వై ఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాలంటీర్వ్యవస్థను, మధ్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బందిని తొలగించడం, ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యస్థను రద్దు చేయడం వంటి అనేక కార్యక్రమాలను లే కుండా చే యడం జరిగిందని అన్నారు. ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్రమం ద్వార పేదలందరికి ఇంటి వద్దకే రేషన్ అందజే సేవారని, నేడు ఈ విధానాన్ని రద్దు చేయడం ద్వారా మరోసారి పేదలకు నష్టం వాటి లుతుందని ప్రభుత్వం పునఃపరిశీలించాలని పున రుద్ధ రించాలని కోరారు. అలాగే ఎండీయులు మరియు వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతారని, రోడ్డున పడతారని వాపోయారు. వైఎస్సార్సీపీ ఎండీయులకు మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కారురవికుమార్, డా.మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# యోగా చేస్తున్న హౌసింగ్ మరియు మెడికల్ సిబ్బంది అధికారులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మే 21 నుండి జూన్ 21 వరకు యోగా మాసోస్తవాలను నిర్వహిస్తున్న సందర్భంగా నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం క్రాంతి నగర్ లో ఉన్న జిల్లా హౌసింగ్ కార్యాలయం మైదానంలో నంద్యాల జిల్లా హౌసింగ్ పిడి శ్రీహరి గోపాల్ ఆధ్వర్యంలో జిల్లా హౌసింగ్ కార్యాలయంలోని అధికారులతో పాటు మెడికల్ సిబ్బంది యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి ఐ. శ్రీహరి గోపాల్ మాట్లాడుతూ.. మానవుని జీవితంలో యోగ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నదని, మనిషి జీవించడానికి ఆహారం ఏ విధంగా అయితే తీసుకుంటామో, మరింత ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందడానికి యోగాను కూడా మన దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. యోగ చేయడం ద్వారా మీ పనులలో చురుగ్గా ఉంటూ అనారోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు అన్నారు. యోగా చేయడం ద్వారా మానవుని జీవితంలో ఆరోగ్యపరంగా మరుగు మరింత మెరుగైన జీవన ప్రమాణాన్ని పొందవచ్చునన్నారు. రామచంద్ర మిషన్ మేనేజర్ శ్రీనివాసరావు మరియు యోగా మాస్టర్లు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు శ్రీమతి ఆశ, శ్రీమతి డాక్టర్ సీసీ లీనా అన్న సేల్స్ , మరియు అధికారులు సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# ముంబైలో కేసుల పెరుగుదల

**ముంబై:** కరోనా మహమ్మారి మరోమారు విజృంభిస్తోంది. హాంకాంగ్, సింగపూర్‌తో సహా ఆసియాలోని కొన్ని దేశాలలో కోవిడ్-19 కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశంలోని పలు రాష్ట్రాల్లోనూ కరోనా కేసులు నమోదువుతున్నాయి. ఈ వివరాలను ఆయా రాష్ట్రాల అధికారులు మీడియాకు వెల్లడించాయి. మునుపటి వేవ్‌లతో పోలిస్తే మొత్తం కేసులు సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, దేశంలోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్‌తో పాటు పలు నగరాలలో కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మహారాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుత మే నెలలో ముంబైలో ఇప్పటివరకూ కొత్తగా 95 కేసులు నమోదయ్యాయి. జనవరి నుండి చూసుకుంటే మహారాష్ట్రలో మొత్తంగా 106 కేసులు నమోదయ్యాయి. ఇది గణనీయమైన పెరుగుదల అని నిపుణులు అంటున్నారు. మహారాష్ట్రలో ప్రస్తుతం 16 మంది కోవిడ్ బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇన్‌ఫెక్షన్ వ్యాపించకుండా ఉండేందుకు బాధితులను కెమ్ ఆస్పత్రి నుంచి సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారని ది టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక రిపోర్టులో వెల్లడించింది.



మరోవైపు ముంబై మహా నగరంలో ఇన్ఫ్లుఎంజా, శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న రోగులకు కోవిడ్-19 పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా ముందు జాగ్రత్త చర్యగా పూణేకు చెందిన వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. నాయుడు ఆసుపత్రిలో 50 పడకలను ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం నగరంలో ప్రభుత్వ ఆసుపత్రులలో కరోనావైరస్ యాక్టివ్ కేసులు లేవు. ఇటీవల 87 ఏళ్ల వృద్ధుడికి పాజిటివ్ వచ్చిందని, అయితే అతను వైద్య చికిత్సతో కోలుకున్నాడని పూణే మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి నీనా బోరాడే తెలిపారు. ఆస్పత్రులలో ప్రస్తుతం ఎటువంటి పరీక్షలు నిర్వహించడం లేదని, కేంద్ర మార్గదర్శకాల కోసం ఎదురు చూస్తున్నట్లు నీనా తెలిపారు.

తాజాగా తమిళనాడు, గుజరాత్, కేరళలో కొత్తగా కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. అలాగే పుదుచ్చేరిలో 12 కొత్త కేసులు నమోదయ్యాయి. చెన్నైలో ఇన్ఫ్లుఎంజాకు కారణమైన జ్వరాలు పెరుగుతున్నాయి. ఇవి కరోనా ఇన్ఫెక్షన్ అనుమానాలను పెంచుతున్నాయి. ప్రస్తుతానికి కర్ణాటకలో 16 యాక్టివ్ కేసులను నిర్ధారించగా, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కొత్తగా ఏడు కొత్త కేసులు నమోదయ్యాయి. వీరంతా ఇంటివద్దనే చికిత్స పొందుతున్నారు. వైద్యులు వీరి నుంచి శాంపిల్స్‌ను సేకరించి, ల్యాబ్‌కు పంపించారు. రిపోర్టుల కోసం ఎదురు చూస్తున్నారు.

# అటెన్షన్‌లో కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వస్తున్నారంటే కేంద్ర మంత్రుల్లో గుండె దడ మొదలవుతుంది. ఆయన ఫైళ్లు పట్టుకుని మరీ వచ్చి రాష్ట్రానికి సంబంధించిన నిధులు, ప్రాజెక్టుల కోసం వస్తారు. అందుకే చంద్రబాబు ఢిల్లీ టూర్ అంటే కేంద్ర మంత్రులు ఆయన ఏ ప్రతిపాదనలు తీసుకు వస్తారోనన్న ఉత్కంఠ వారిలో నెలకొంటుందట. ఏ ముఖ్యమంత్రి కూడా ఢిల్లీకి ఇన్నిసార్లు వచ్చి తమ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల కోసం ప్రయత్నించడం లేదని, కానీ చంద్రబాబు మాత్రం నెలలో రెండు సార్లు ఢిల్లీకి వచ్చి తమను కలసి వినతులను సమర్పించి తమ పనులను సాధించుకు వెళుతున్నారని కేంద్ర మంత్రులే అనుకుం టున్నారట. చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు ఢిల్లీలోనే చంద్రబాబు ఉండనున్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళతారు. రేపు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలవనున్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో పాటు ఏడుగురు కేంద్ర మంత్రులతో శుక్రవారం భేటీ కానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై చర్చించనున్నారు. దీంతో చంద్రబాబు వస్తున్నారని, అపాయింట్ మెంట్ కావాలని అడిగిన వెంటనే వారు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు వివరాలను తెప్పించుకునే పనిలో ఉన్నారట.ముఖ్యంగా ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ల మద్దతు పైనే ఆధారపడి ఉంది. వీరిద్దరూ మోదీ కంటే ముందు నుంచి రాజకీయాల్లో ఉన్నవారు. రాజకీయ




అనుభవం ఉన్న నేతలు మాత్రమే కాకుండా తమకు అవసరమైన వాటిని పట్టుబట్టి సాధించుకోవడంలో దిట్టలని పేరుపొందారు. ఇద్దరి నేతల అవసరాలు కూడా కేంద్రానికి ఉండటంతో అడిగిన వెంటనే అపాయింట్ మెంట్లు కూడా ఇచ్చేస్తున్నారు. అందులోనూ ఏపీ పరిస్థితి వేరు. అనేక హామీలు ఇచ్చి 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో రెండు పార్టీలు కలసి ఉన్నాయి..అయినా ప్రజా సమస్యల పరిష్కారం ఇలా చేయొచ్చుగా సామరస్యంగానే చెప్పి... ఈ నేపథ్యంలో చంద్రబాబు తీసుకు వచ్చే ప్రతిపాదనలతో పాటు నిధుల విషయంలో కూడా చూసీచూడనట్లు వ్యవహరించాల్సి ఉంటుంది. చంద్రబాబు కూడా ఒక పట్టాన వదిలి పెట్టే రకం కాదు. ఆయన గత పర్యటనలో తనకు ఇచ్చిన హామీలను ఇంకా పెండింగ్ లో ఉండటాన్ని కూడా ప్రస్తావించి కేంద్ర మంత్రులను ఇరకాటంలో పడేస్తారు. అంతే కాదు సామరస్యంగా, సానుకూలంగా మాట్లాడుతూనే రాష్ట్ర ప్రయోజనాలకు అవసరమైన ప్రాజెక్టులను, నిధులను తీసుకెళ్లడంలో చంద్రబాబు నేర్పరి అని హస్తినలో టాక్. అందుకే చంద్రబాబు హస్తిన ప్రయాణం అంటే టీడీపీ పార్లమెంటు సభ్యుల హడావిడి అటుంచితే.. కేంద్ర మంత్రులు మాత్రం హై అటెన్షన్ లో ఉండాల్సిందేనట.

# భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశాం

**ఢిల్లీ:** దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి హాజరైన కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు అమిత్ షా.



### ఉరీ, సర్జికల్ స్ట్రైక్

2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రైక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ స్ట్రైక్ ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది.

### పుల్వామా ఎయిర్ స్ట్రైక్

ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రైక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.

### పహల్గామ్ దాడికి, ఆపరేషన్ సిందూర్

ఇటీవల పహల్గామ్‌లో పాకిస్థాన్ ఉగ్రవాదులు అమాయక పర్యాటకులను వారి మతం ఆధారంగా గుర్తించి హతమార్చారు. ఈ దారుణ ఘటనకు సమాధానంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, ప్రధానమంత్రి మోదీ రాజకీయ దృఢత్వం కలిసి పనిచేశాయి. చివరకు ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తైంది. ఈ సందర్భంగా ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత సైన్యాన్ని ప్రశంసిస్తున్నాయని షా వెల్లడించారు.

### బీఎస్ఎఫ్ పాత్ర

ఈ సందర్భంగా బీఎస్ఎఫ్‌ను అమిత్ షా మెచ్చుకున్నారు. భారతదేశానికి అత్యంత సవాలుతో కూడిన సరిహద్దులైన బంగ్లాదేశ్, పాకిస్థాన్ రక్షణ బాధ్యతను బీఎస్ఎఫ్‌కు అప్పగించినట్లు ప్రస్తావించారు. ఈ క్రమంలో బీఎస్ఎఫ్ ఆ బాధ్యతను అద్భుతంగా నిర్వర్తిస్తోందని అమిత్ షా అన్నారు. మీ సామర్థ్యంతో ఈ సరిహద్దులను గొప్పగా కాపాడారని షా కొనియాడారు. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం మరోసారి తన శక్తిని నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, ప్రధానమంత్రి మోదీ తగిన సమాధానం ఇస్తామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఆ వాగ్దానాన్ని నెరవేర్చినట్లు చెప్పారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చిందన్నారు కేంద్రమంత్రి అమిత్ షా.

## కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు?



ఇంటర్నెట్ డెస్క్: రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇవి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ ఖరగ్‌పుర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్‌ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది. ఐఐటీ ఖరగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్‌ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పుర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది.

**పోక్సో చట్టం కింద దోషిగా తేలిన వ్యక్తికి ఏ శిక్షా వేయని సుప్రీంకోర్టు!**

కోటాలో నీట్‌కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్‌ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. "రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదు? అని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

## పాక్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టేందుకు భారత్ ప్రయత్నాలు

ఇంటర్నెట్‌డెస్క్:



పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆవేదనతో రగిలిపోయిన భారత్.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్ర నాగులకు ఆశ్రయం కల్పిస్తున్న పాక్ పైనా చర్యలకు ఉపక్రమించింది. సింధు నది జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. అఖిలపక్ష సభ్యులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దాయాది చర్యలను తూర్పారబడుతూ.. దౌత్య మార్గాల్లోనూ ఒత్తిడి తీసుకొస్తోంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమని పాకిస్థాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు పంపుతోంది. ఈ క్రమంలోనే పాక్ ఆర్థిక మార్గాలను మూసివేసి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపైనా దెబ్బ కొట్టేందుకు భారత్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే దాయాదికి ఆర్థిక సాయం అందించే ప్రపంచ బ్యాంక్, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎన్ఏటీఎఫ్)లను కలవాలని భారత్ యోచిస్తోంది. ప్రపంచ బ్యాంక్ 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం చేస్తుందని పాక్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. జూన్ నెలలో వరల్డ్ బ్యాంక్ దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పహల్గాం దాడిని ఉటంకిస్తూ.. ప్యాకేజీపై పునరాలోచించాలని ప్రపంచ బ్యాంక్‌కు విజ్ఞప్తి చేసేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్న కారణంతో 2018 జూన్‌లో పాకిస్థాన్‌ను 'గ్రే జాబితా'లో చేర్చారు. దీంతో ప్రపంచ ఆర్థికసంస్థల నుంచి నిధులు మంజూరయ్యేవి కాదు. అయితే, ఉగ్రవాదం అణచివేతకు కృషి చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న కొందరిని జైళ్లలో పెట్టడంతో.. 2022 అక్టోబర్‌లో పాక్‌ను ఆ జాబితా నుంచి తొలగించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పాక్‌ను మళ్లీ గ్రే జాబితాలో చేర్చాలని ఎఫ్ఏటీఎఫ్‌పై భారత్ తీవ్రంగా ఒత్తిడి తీసుకొస్తోంది. ఒకవేళ పాక్‌ను మళ్లీ ఆ జాబితాలో చేరిస్తే.. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన 2 బిలియన్ డాలర్ల ప్యాకేజీ ఆగిపోయే అవకాశం ఉంది. మరోవైపు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎమ్ఎఫ్) సంస్థ పాకిస్థాన్‌కు మే 9న 1 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8,500 కోట్లు) ఆర్థికసాయం మంజూరు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.

## మహిళల హక్కుల్లో ప్రసూతి సెలవులు కీలకమైనవి..!



**ఇంటర్నెట్‌డెస్క్:** మహిళలకు ప్రసూతి సెలవులను దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి సమర్థించింది. వారు మాతృత్వపు లబ్ధి, సంతానం పొందే హక్కుల్లో ఇవి అత్యంత కీలకమైనవని అభివర్ణించింది. ఏ సంస్థ స్త్రీలకు ఉన్న ప్రసూతి సెలవు హక్కును హరించలేదని న్యాయస్థానం వెల్లడించింది. తమిళనాడుకు చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయినికి రెండో వివాహం అనంతరం బిడ్డకు జన్మనిచ్చేందుకు ప్రసూతి సెలవులను నిరాకరించారు. దీంతో ఆమె అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తన మొదటి వివాహం నుంచి ఇద్దరు బిడ్డలకు జన్మనివ్వడంతో.. తాజాగా మరోసారి ప్రసూతి సెలవులకు నిరాకరించినట్లు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్ర నిబంధనల ప్రకారం తొలి ఇద్దరు పిల్లలకు మహిళలు ప్రసూతి లబ్ధిని పొందే అవకాశం ఉంది. తాను రెండో వివాహం చేసుకొన్న అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరినట్లు ఆ ఉపాధ్యాయిని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు.. తన రెండు కాన్పులకు ఎటువంటి ప్రసూతి సెలవులు వాడుకోలేదన్నారు. ఈ సందర్భంగా ఆమె తరఫున వాదిస్తున్న న్యాయవాది కేవీ ముత్తుకుమార్ స్పందిస్తూ.. ఆమె ప్రాథమిక హక్కులను హరించేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఉందని పేర్కొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు
### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్





**కర్నూలు మే 24, ఆంధ్ర ప్రగతి**
ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు..శనివారం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామం బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్, విజయవాడ ఎంపీ మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రౌండ్ విస్తీర్ణం ఎంత ఉంది,లెవెలింగ్ పనులు, ఫెన్సింగ్ పనుల పురోగతి గురించి మంత్రి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు..మంచి ఆర్కిటెక్ట్ తో, అవసరమైన సౌకర్యాలతో, మంచి డిజైన్ లతో స్టేడియంను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏ సి ఏ ప్రతినిధులకు సూచించారు.విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రౌండ్ ప్రణాళిక ను జూన్ 7 వ తేది నాటికి రూపొందించాలన్నారు...అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించి, త్వరితగతిన గ్రౌండ్ నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ గ్రౌండ్ ను రోవర్ తో సర్వే చేయించి నివేదికను రేపటి లోపు ఇవ్వాలని కలెక్టర్ కర్నూలు మండలం తహశీల్దారు ను ఆదేశించారు..
అనంతరం మంత్రి, కలెక్టర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు.. ట్యాంక్ ఎదురుగా ఉన్న భూమిని ఆక్రమణకు గురి కాకుండా చూసుకోవాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఆ భూమిని ఎకో పార్క్ లా అభివృద్ధి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండుమూడి శ్రీనివాస్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూల్ ఆర్డీవో సందీప్, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్ బాబు, కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# సేమ్ సీన్... వైసీపీ కేంద్ర కార్యాలయం సమీపంలో నిప్పు పెట్టిన దుండగులు




తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం సమీపంలో మరోసారి అగ్నిప్రమాదం జరగడం కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ కార్యాలయం దగ్గర ఉన్న పచ్చదనానికి నిప్పుపెట్టారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వైసీపీ కేంద్ర కార్యాలయానికి దగ్గర్లో ఉన్న గ్రీనరీలో అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై వైసీపీ కార్యాలయ సిబ్బంది తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే ఈ చర్యకు పాల్పడి ఉంటారని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.
గతంలో కూడా ఇదే తరహాలో రెండుసార్లు అగ్నిప్రమాదాలు జరిగాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన మొదటిసారి ఇలాంటి ఘటనే చోటుచేసుకోగా, ఆ మరుసటి రోజే, అంటే ఫిబ్రవరి 6న, పార్టీ ఆఫీసు ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఘటనకు సంబంధించి సీసీ కెమెరా ఫుటేజ్‌ను అందించాలని పోలీసులు ఫిబ్రవరి 7న పార్టీ కార్యాలయానికి నోటీసులు ఇచ్చారు. అయితే, ఆ రోజు సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఫుటేజ్ అందుబాటులో లేదని వైసీపీ కార్యాలయ సిబ్బంది పోలీసులకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. దీంతో పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది.వరుసగా జరుగుతున్న ఈ అగ్నిప్రమాద ఘటనలు వైసీపీ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద భద్రతా ఏర్పాట్లపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేసే చర్యల్లో భాగంగా, పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమయ్యేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం.

# ఎల్ఐసీ సంచలనం: 24 గంటల్లో లక్షల పాలసీలు, గిన్నిస్ రికార్డు!

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 24 గంటల వ్యవధిలో అత్యధిక సంఖ్యలో బీమా పాలసీలను విక్రయించి గిన్నిస్ వరల్డ్ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది జనవరి 20వ తేదీన ఈ అసాధారణ విజయాన్ని అందుకున్నట్లు ఎల్ఐసీ తాజాగా ఓ ప్రకటనలో అధికారికంగా తెలియజేసింది. తమకున్న భారీ ఏజెంట్ల వ్యవస్థ వల్లే ఈ ఘనత సాధ్యమైందని, దీనిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించిందని సంస్థ పేర్కొంది.
జనవరి 20న దేశవ్యాప్తంగా ఉన్న ఎల్ఐసీ ఏజెంట్లు అద్భుతమైన పనితీరు కనబరిచారు. ఆ ఒక్క రోజే, ఏకంగా 4,52,839 మంది ఏజెంట్లు కలిసి మొత్తం 5,88,107 జీవిత బీమా పాలసీలను జారీ చేసినట్లు ఎల్ఐసీ తెలిపింది. బీమా రంగ చరిత్రలో కేవలం 24 గంటల్లో ఇన్ని పాలసీలు జారీ కావడం ఇదే మొట్టమొదటిసారని సంస్థ తెలిపింది.
తమ ఏజెంట్లు తమ కార్యదక్షతతో ఒక నూతన ప్రమాణాన్ని నెలకొల్పారని ప్రశంసించింది. ఇది తమ ఏజెంట్ల అలుపెరగని కృషికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడింది. ఎల్ఐసీ తన వినియోగదారులకు, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే తమ ప్రధాన లక్ష్యానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది.
ఎల్ఐసీ వ్యవస్థాపక దినోత్సవమైన జనవరి 20న 'మ్యాడ్ మిలియన్ డే' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) అయిన సిద్ధార్థ మొహంతి, ప్రతి ఏజెంట్ కనీసం ఒక్క పాలసీ అయినా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఏజెంట్లు ఉత్సాహంగా పాల్గొని ఈ అరుదైన రికార్డును సాధించడంలో కీలక పాత్ర పోషించారు.

# పోలవరం ప్రాజెక్టు... ఏపీ ప్రతిపాదనపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం



పోలవరం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ నుంచి నీటి ఎత్తిపోతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్న వార్తలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)తో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి లేఖ రాశారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు.కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోందని తెలంగాణ తన లేఖలో ఆరోపించింది. ఈ చర్య వల్ల గోదావరి డెల్టా ఆయకట్టు ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా, పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తోడి వాడుకోవడం అనేది ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేసింది.తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న ప్రతి నీటిపారుదల ప్రాజెక్టుకు నీటి లభ్యత లేదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలుపుతోందని, అలాంటిది ఇప్పుడు ఏపీ మాత్రం డెడ్ స్టోరేజీ నుంచి కొత్తగా ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ఈఎన్‌సీ తన లేఖలో ప్రశ్నించారు. డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోయడం అనేది సీడబ్ల్యూసీ గతంలో జారీ చేసిన అనుమతులకు కూడా పూర్తిగా విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది.ఈ విషయంలో కేంద్ర జల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా నిరోధించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం నుంచి డెడ్ స్టోరేజీ నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చూడాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జల సంఘం గతంలో ఇచ్చిన అనుమతులకు కూడా ఈ ప్రతిపాదన వ్యతిరేకంగా ఉందని ఆయన తన లేఖలో పునరుద్ఘాటించారు. తక్షణమే గోదావరి నదీ యాజమాన్య బోర్డుతో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ జోక్యం చేసుకుని, ఈ వివాదాస్పద ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగకుండా అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది

# నిర్దిష్ట సమయాల్లోనే ప్రోటోకాల్ దర్శనం

### -దుర్గగుడి ఈవో వి కే శీనా నాయక్



విజయవాడ, : కనకదుర్గమ్మ వారి దర్శనానికి వచ్చే విఐపి లందరూ నిర్దేశించిన సమయంలోనే ప్రోటోకాల్ దర్శనానికి రావాలని దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి, డిప్యూటీ కలెక్టర్ శీనా నాయక్ సూచించారు. సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వీఐపీల కోసం ప్రత్యేక టైమ్ స్లాట్ల లను కేటాయించినట్లు తెలిపారు.ప్రతిరోజు ఉదయం 11.45 నుంచి మధ్యాహ్నం 12.15 మధ్య శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో అమ్మవారికి మహా నైవేద్య సమర్పణ నిమిత్తం అంతకు ముందు ఆనవాయతీ ప్రకారం ఆలయ శుద్ధి కార్యక్రమం ఉన్నందున ప్రతిరోజూ ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వి.ఐ.పి. దర్శనాలు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.
దేవస్థానంలో అభివృద్ధి పనులు జరుగుతున్నందున పార్కింగ్ సమస్య ఎదురవటం, నైవేద్య సమయంలో దర్శన విరామం వలన పసిపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు కొద్ది సమయం వేచి ఉండ వలసివస్తున్నందున ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు కాకుండా అంతకు ముందు, ఆ తరువాత సమయాలలో దర్శనానికి షెడ్యూల్ నిర్ణయించుకోవాలని సూచించారు.ఈ సమయంలో రద్దీ ఎక్కువగా ఉండుటవలన భక్తులు ఇబ్బంది పడకుండా, సకాలంలో శ్రీఅమ్మవారి దర్శనం త్వరితగతిన చేయించి సంతృప్తిగా వెళ్ళేందుకు గానూ ప్రతిరోజూ ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వి.ఐ.పి. దర్శనాలు నిలుపుదలకు నిర్ణయించినట్లు తెలిపారు.ప్రతీరోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 వరకు ఎప్పటి లాగనే 4 క్యూలైన్లద్వారా శ్రీఅమ్మవారి దర్శనం పరిపూర్ణంగా చేసుకొనవచ్చున్నారు. నైవేద్య విరామము, రద్దీ సమయలు ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వీలైనంత వరకు దర్శనానికి షెడ్యూల్ నిర్ణయించుకోవద్దని, వి.ఐ.పి.దర్శన అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోమని స్పష్టం చేశారు. సాధారణ భక్తుల సౌకర్యార్థం ప్రతి ఒక్కరు దేవస్థానం అధికారులకు సహకరించాలని ఈఓ శినా నాయక్ విజ్ఞప్తి చేశారు.

# మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

- అంతర్జాతీయ యోగా నిర్వహించడం అదృష్టం
- హోం మంత్రి వంగలపూడి అనిత



**విశాఖపట్నం,:**భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. యోగా ఆరోగ్యానికి అవసరమని అన్నారు. నిత్యం యోగాతో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం అన్నారు. దీనికి ప్రధాని రావడం మరింత సుదినమని అన్నారు. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యలను గాలికొదిలేసిన మోడీ

- ఆపరేషన్ సింధూర్ పేరుతో సరికొత్త నాటకానికి తెర
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శలు



**గుంటూరు,:**నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రైవేట్ సంస్థలను కార్పొరేట్ రంగాలకు ధారాదత్తం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర స్థాయి పాటలు, కళారుపాలా శిక్షణా శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగించారు. కమ్యూనిస్టులను, కమ్యూనిస్టు భావాజాలను అంతం చేయాలని చూస్తున్నారని చెప్పారు. బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజా సమస్యలను ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. విదేశాలలో ఉన్న 70 లక్షల కోట్లు ఎన్నికలలో గెలవగానే భారత్ కు తెప్పిస్తానని చెప్పి మాట తప్పారన్నారు. ప్రజా సమస్యలు తీర్చకుండా ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడు తున్నారని రామకృష్ణ ఆరోపించారు. పహాల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు చనిపోవడం బాధాకరమన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడి మోడీ యుద్ధాన్ని ఆపేశారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒక నరహంతక పరిపాలన చేస్తుందని విమర్శించారు. విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలపై పోరాటానికి సన్నద్ధం అవుతామని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.



# పంజాబ్ కింగ్స్ పై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ సీజన్ లో తమ ఆకరి మ్యాచ్ ఆడిన ఢిల్లీ.. బలమైన పంజాబ్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి, సీజన్ ను విజయంతో ముగించింది. తమ ఆఖరి మ్యాచ్ లో బలమైన పంజాబ్ ను 6 వికెట్ల తేడాతో ఓడించిన ఢిల్లీ, సీజన్ ను విజయంతో ముగించింది.

అయితే, ఈ విజయంతో ఢిల్లీకి ఎలాంటి లాభం లేకపోయినప్పటికీ%ూ% పంజాబ్ జట్టుకు అగ్రస్థానం ఆశలకు గండి పడినట్టైంది.

కాగా, ఈ మ్యాచ్ లో 207 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ%ూ% ఆది నుంచే దూకుడుగా ఆడింది ఓవైపు వికెట్లు పడుతున్నా.. పంజాబ్ బౌలర్ లను ధాటిగా ఎదుర్కుంటూ.. కావాల్సిన పరుగులు దంచేసింది. ఈ క్రమంలో ఈ సీజన్ లో కన్సిస్టెన్సీతో ఆడిని కేఎల్ రాహుల్ (35), కెప్టెన్ ఫాఫ్ డూప్లిసిస్ (23), సెదికుల్లా అటల్ (22) రాణించగా.. కరుణ్ నాయర్ (44) అదరగొట్టాడు. ఇక సమీర్ రిజ్వీ (58) అర్ధశతకంతో అజేయంగా నిలవకగా.. ట్రిస్టన్ స్టబ్స్ (18) నాటౌట గా నిలిచాడు.

ఇక పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ రెండు వికెట్లు తీయగా%ూ% మార్కో జాన్సెన్, ప్రవీణ్ దూబే ఒక్కో వికెట్ పడగొట్టారు.



# టీమ్ఇండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

- వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ నియామకం
- ఇంగ్లండ్ పర్యటనకు జట్టు ప్రకటన



భారత టెస్టు క్రికెట్ లో నూతన శకం షురూ అయ్యిందని చెప్పవచ్చు. సుదీర్ఘ ఫార్మాట్ లో రోహిత్ శర్మ, వారసుడిగా యువ ఆటగాడు శుభ్ మన్ గిల్ ను బీసీసీఐ శనివారం ఎంపిక్ చేసింది. అందరూ ముందుగానే ఊహించినట్లుగానే టెస్ట్ జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్ చేతిలో పెట్టింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్ మన్ గిల్, వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ ను సెలక్ట్ చేసింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది బీసీసీఐ. జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో 5 టెస్టుల సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా గిల్ టీం ఇండియాకు 37వ టెస్ట్ కెప్టెన్ కానున్నాడు. 25 ఏళ్ల గిల్ టీం ఇండియాకు 5వ అతి పిన్న వయస్కుడైన టెస్ట్ కెప్టెన్. ఇంగ్లాండ్ గడ్డపై బ్యాట్‌తోనే కాకుండా కెప్టెన్సీలోనూ బాగా రాణించడం ఇప్పుడు గిల్ ఎదుర్కొనే కఠినమైన సవాలు. అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. శార్దుల్ ఠాకూర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తమ స్థానాన్ని నిలుపుకోగలిగారు. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ కూడా జట్టులో ఉన్నారు. IPL 2025లో గుజరాత్ టైటాన్స్ తరపున అద్భుతమైన బ్యాటింగ్ చేసినందుకు సుదర్శన్ కు బహుమతి లభించింది



# బుమ్రాకు టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు ఎందుకివ్వలేదు?

చాలా కాలంగా, జస్‌ప్రీత్ బుమ్రా కూడా టెస్ట్ జట్టు కెప్టెన్సీ రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కానీ సెలెక్టర్లు గిల్ వైపే మొగ్గు చూపారు. అయితే ఈ నిర్ణయం వెనుక కారణం కూడా వెలుగులోకి వచ్చింది. జట్టు ప్రకటన తర్వాత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ టెస్ట్ కెప్టెన్‌గా బుమ్రాను కాదని.. శుభ్‌మాన్ గిల్‌ను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. అయితే బుమ్రా మొత్తం సిరీస్ ఆడతాడనే గ్యారెంటీ లేదని అగార్కర్ అన్నారు. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు టెస్టులకూ బుమ్రా అందుబాటులో ఉంటాడని తాను అనుకోలేదని అగార్కర్ అన్నారు. అతను మూడు మ్యాచ్‌లు ఆడినా లేదా నాలుగు మ్యాచ్‌లు ఆడినా, మనం ఫిజియో బృందంతో కలిసి దీనిని అంచనా వేయాల్సి ఉంటుందని తెలిపారు. బుమ్రా ఫిట్‌నెస్, పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యలను బట్టి స్పష్టంగా అర్థం అవుతోంది. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, ఇంగ్లాండ్‌లో వరుసగా ఐదు టెస్టులు ఆడటం ఏ ఆటగాడికైనా సవాలు వంటిది. దానికి తోడు, కెప్టెన్సీ బాధ్యతను చేపట్టడం అతనికి మరింత ప్రమాదకరంగా ఉండేది. బుమ్రా గాయం చరిత్ర కూడా ఈ నిర్ణయానికి ఒక ముఖ్యమైన కారణం అయ్యింది. ఆస్ట్రేలియా పర్యటనలోని తొలి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా భారత జట్టును విజయపథంలో నడిపించాడు కానీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూ గాయపడ్డాడు. దీని తరువాత, అతను మైదానంలోకి తిరిగి రావడానికి చాలా సమయం పట్టింది. శుభ్ మన్ గిల్ అన్ని టెస్టులు ఆడేందుకు ఫిట్ గా ఉండటం, అందుబాటులో ఉండటం ఒక కారణమైతే..తన కెప్టెన్సీలో అవగాహన, సహనాన్ని ప్రదర్శించాడు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ కు కెప్టెన్ గా ఉన్నప్పుడు గిల్ తనను తాను వ్యూహాత్మకంగా ఉంటాడనే నమ్మకాన్ని నిరూపించుకున్నాడు. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ సైతం అతనికి జట్టు నాయకత్వాన్ని అప్పగించింది. ఇంగ్లండ్ ను ఎదుర్కోండంపై క్లిష్టపరిస్థితుల్లో ఫాస్ట్ బౌలర్లపై కాస్త ఒత్తిడి ఎక్కువగానే ఉంటుంది. బుమ్రా పనిభారాన్ని నిర్వహించడం చాలా ముఖ్యం. అందుకే బుమ్రా ఎలాంటి ఒత్తిడి లేకుండా తన బౌలింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టగలిగేలా కెప్టెన్సీ బాధ్యతను గిల్‌కు ఇచ్చారు. ఇప్పుడు అందరి దృష్టి ఇంగ్లాండ్ క్లిష్ట పరిస్థితుల్లో తన కొత్త పాత్రలో టీమ్ ఇండియాను ఎలా నడిపిస్తాడనే దానిపై ఉంటుంది. **టీమిండియా జట్టు ఇదే:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధృవ్‌కే జురెల్, ధృవ్‌షింగ్‌టన్ జురెల్ జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

# పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఆర్సీబీ

ఐపీఎల్ 2025లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్??లో సన్?రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్?లో 42 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంపై కన్నేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు షాక్ ఇచ్చింది హైదరాబాద్ జట్టు. అయితే ఈ ఓటమితో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. పంజాబ్ కింగ్స్ జట్టు రెండో స్థానానికి చేరుకుంది. అదే సమయంలో పాయింట్ల పరంగా (17) ఇరు జట్లకు ఒకటే కాగా నెట్‌రన్‌రేట్‌లో మాత్రం పంజాబ్ (ం0.389) కంటే ఆర్సీబీ (ం0.255) వెనుకబడింది. అందుకే ఆర్సీబీని వెనక్కినెట్టింది పంజాబ్. ఆ జట్టుకు ఇంకా రెండు మ్యాచులు ఆడాల్సి ఉండగా బెంగళూరుకు ఒకటే మిగిలి ఉంది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. తొలి డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ (94లిబీ 48బంతుల్లో 7ఐ4, 5ఐ6) అర్ధశతకంతో చెలరేగాడు. త్రుటిలో శతకం తప్పినా తన ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. క్రీజులో నిలదొక్కుకుంటూ బౌండరీల వర్షం కురిపించాడు. అభిషేక్ శర్మ(34బీ 17 బంతుల్లో 3ఐ4, 3ఐ6), అనికేత్ వర్మ (26బీ 9 బంతుల్లో 1ఐ4, 3ఐ6), క్లాసెన్ (24బీ 13 బంతుల్లో 2ఐ4, 2ఐ6) బాగానే ఆడారు.హైదరాబాద్ బ్యాటర్లలో నితీశ్ రెడ్డి (4) మినహా మిగతావారంతా కనీసం ఒక్క ఫోర్ కొట్టకుండా క్రీజును వీడలేదు. అభినవ్ మనోహర్ (12బీ 11 బంతుల్లో 1ఐ4), కమిన్స్ ( 13లిబీ 6 బంతుల్లో 1ఐ4) ఫర్వాలేదనిపించారు. బెంగళూరు బౌలర్లలో రొమారియో షెపర్డ్ 2 వికెట్లు పడగొట్టగా, భువనేశ్వర్, లుంగి ఎంగిడి, సూయష్, కృనాల్ తలో వికెట్ పడగొట్టారు. భారీ లక్ష్యంతో రాయల్? ఛాలెంజర్స్ బెంగళూరు 189 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లీ తప్ప మిగతా నిరాశపరిచారు. తద్వారా ఓటమి చవిచూసింది.



# విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుంది

- టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడు
- కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ కీలక ప్రకటన

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంపై కొంతమంది అభిమానులకు ఇప్పటికీ నమ్మకం లేదు. చాలా మంది విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్‌ను తిరిగి తీసుకొని టెస్ట్ క్రికెట్‌కు తిరిగి రావాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది మాజీ భారత క్రికెటర్లు కూడా విరాట్ కోహ్లీ కొంచెం ముందుగానే రిటైర్ అయ్యారని భావిస్తున్నారు. ఇందులో వీరేంద్ర సెహ్వాగ్ పేరు కూడా ఉంది. విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ నుంచి మరోసారి కీలక ప్రకటన వెలువడింది. ఐపీఎల్ 2025లో శుక్రవారం రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 43 పరుగుల మంచి ఇన్నింగ్స్ ఆడాడు. దీన్ని చూసిన వీరేంద్ర సెహ్వాగ్ మరోసారి తాను ఇంకా రెండేళ్లు టెస్ట్ క్రికెట్ ఆడగలిగేవాడని అన్నాడు. ఖచ్చితంగా విరాట్ టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడని తాను అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌ను గమనిస్తే.. ఇంకా రెండు సంవత్సరాలు సులభంగా ఆడగలిగేవాడని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కానీ ఈ నిర్ణయం వెనుక గల కారణాలను విరాట్ కోహ్లీ మాత్రమే చెప్పగలడని పేర్కొన్నాడు. ఇది కోహ్లీ వ్యక్తిగత నిర్ణయమని లేదా విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుందని సెహ్వాగ్ అన్నాడు. ఐపీఎల్ 2025 తర్వాత టీమిండియా జూన్‌లో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. భారత్, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. మే 12న సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు రోహిత్ శర్మ మే 7న సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాలు వారం వ్యవధిలో రిటైర్మెంట్ ప్రకటించడంతో అభిమానులు చాలా ఆశ్చర్యపోయారు.



# జూన్ 1 నుంచి థియేటర్ల బంద్ లేదు

**• కావాలనే కొందరు తప్పుడు ప్రచారం**



జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లోసినిమా థియేటర్ల బంద్ ఏమీ లేదని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. థియేటర్లకు కూడా పర్సంటేజీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశానికి సంబంధించిన వివరాలను ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ వెల్లడించారు. థియేటర్ల బంద్ అనేది తప్పుగా చిత్రీకరించారు. చర్చలు జరగకపోతే, జూన్ 1వ తేదీ నుంచి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నది మాత్రమే నిజం. కానీ, అందరూ థియేటర్లు మూసి వేస్తారన్న సమాచారాన్నే ప్రచారం చేశారు. ప్రస్తుతం అలాంటిదేమీ లేదు. కేవలం ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌లను బంద్ చేస్తున్నామనడం సరికాదు. కొన్ని వార్తలు బిజినెస్‌ను దెబ్బతీస్తాయి. చిత్ర పరిశ్రమలో వంద సమస్యలు ఉన్నాయి. అన్నీ ఒకదానితో ఒకటి కనెక్ట్ అయి ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటీ పరిష్కరించుకుంటూ రావాలి. థియేటర్ల పర్సంటేజీ విషయమై కొన్నేళ్లుగా ఎలాంటి చర్చ జరగలేదు. ప్రస్తుతం జరుగుతోంది. తర్వాత రోడ్ మ్యాప్ ఏంటనేది నిర్ణయిస్తాం. మూడు సెక్టార్ల నుంచి కమిటీ- వేస్తున్నాం. నిర్ణీత సమయంలోగా సమస్యలు పరిష్కరించుకుంటాం. ఈనెల 30న జరిగే సమావే శంలో కమిటీ ఎవరనేది నిర్ణయిస్తాం అని వివరిం చారు. అయితే థియేటర్ల బంద్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, దాని ప్రతినిధుల నుంచి వచ్చే సమాచారమే అధీకృతం. దానికి మేము సమాధానాలు చెబుతాం. ఫిల్మ్ ఛాంబర్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా రాయడం సరికాదన్నారు. . ఏపీ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి ఇండస్ట్రీలోని సమస్యలను వివరిస్తామని ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ అన్నారు.



# ప్రభాస్ ..సో కూల్ మ్యాన్

**• మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు- ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజంగా అతను చాలా సైలెంట్ గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్ గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్ద స్టార్ అయినా సరే ఎలాంటి ప్రౌడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడుతూ కనిపిస్తారు. ఆయన సెట్ లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు' అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసాబ్ టీజర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ -టైమ్ ఇందులో ప్రభాస్ హర్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీ-జర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే హాలిడే ట్రిప్ నుంచి ప్రభాస్ ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. వచ్చిన వెంటనే రాజాసాబ్ పనుల్లో బిజీగా గడుపుతున్నాడు.



# విజయ్ రౌడీ జనార్ధన్‌లో కీర్తి సురేశ్

మహానటి' చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి సడెన్‌గా, తన పాత్రల ఎంపిక విషయంలో రూట్ మార్చింది. తన 'వెర్షన్ 2.0' ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్టు- తెలుస్తోంది. ఈ మార్పుకు నిదర్శనం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా 'రౌడీ జనార్ధన్' అని చెప్పాలి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న ఈ 'రౌడీ జనార్ధన్' చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతుంది. అంతే కాదు ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు. 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ లిప్ లాక్ మాత్రం లేదు. మరి, 'రౌడీ జనార్ధన్' లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ప్రజంట్ కీర్తి ఐడియాలజీ మొత్తం చేంజ్ అయ్యింది.. తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడటం లేదు. నెట్‌ఫ్లిక్స్ కోసం 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు- తెలుస్తుంది.

# ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్' సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన 'మహాకాళి' కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు- ..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం-టె-డ్ ప్రాజెక్ట్ 'మహాకాళి' లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.






# బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూత

**• సంతాపం తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ తదితరులు**

బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారని కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. ముకుల్ దేవ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముకుల్ దేవ్‌తో ఉన్న అనుబంధాన్ని టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ గుర్తుచేసుకున్నారు. ముకుల్ మరణించడం బాధాకరం.'అదుర్స్'లో ఆయనతోపాటు- వర్క్ చేసినప్పుడు ఆయన నిబద్ధత తెలిసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ముకుల్‌ను గుర్తుచేసుకుంటూ బాలీవుడ్ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నట్లు- మనోజ్ బాజ్‌పాయ్ విచారం వ్యక్తం చేశారు. గొప్ప కళాకారుడని.. కాలం ఆయన్ని త్వరగా తీసుకెళ్లిపోయిందన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ముకుల్ ఆత్మకు శాంతి చేకూరాలని సోనూసూద్ పోస్ట్ పెట్టారు. 'సింహాద్రి', 'సీతయ్య', 'మాస్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్. సీరియల్ నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 'దస్తక్'తో నటుడిగా వెండితెరకు పరిచమైన ఆయన బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగు, పంజాబీ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. రవితేజ హీరోగా నటించిన 'కృష్ణ'తో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమా తర్వాత 'కేడి', 'అదుర్స్', 'సిద్ధం', 'మనీ మనీ మోర్ మనీ', 'నిప్పు', 'భాయ్' చిత్రాల్లో నటించారు. 2022లో విడుదలైన 'అంత్ ది ఎండ్' తర్వాత ఆయన సినిమాల్లో కనిపించలేదు.

# సినిమాహాళ్ల బంద్ నిర్ణయం తప్పు

**• పవన్ సినిమాకు ముందే ఎందుకీ దురాలోచన**

**• మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్**

జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై విచారణ చేపట్టాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రికందుల దుర్గేష్ ఆదేశిచారు. అసలు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ సమయంలోనే ఇలాంటి నిర్ణయం ఎందుకు అని ప్రశ్నించారు. . హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమే విచారణ అన్నారు.. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసినట్లు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయకుండా ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమేనని అని.. సినిమా ఇండస్ట్రీకి సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఏ సమస్యనైనా సానుకూలంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించకుండా జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని హితవుచెప్పారు.. సినిమా రంగానికి సంబంధించి ఒక కొత్త పాలసీను కూడా తీసుకురాబోతున్నాం అని వెల్లడించారు.. సినీ పరిశ్రమనికి ప్రభుత్వం తరపునుంచి పూర్తి సహకారం ఉంది... పర్సంటేజ్ పెంచాలని ఎగ్జిక్యూటర్స్ అడుగుతున్నారనేది తెలిసిందన్నారు. ఏపీ, తెలంగాణలో థియేటర్స్ అన్ని లీజుకు తీసుకొని నడుపుతున్నారు... హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు ఈ వాతావరణం ఎందుకు వచ్చిందని చాలామంది అడుగుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. ఎంక్వయిరీ మొదలైంది. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ప్రొడ్యూసర్స్.. సంపూర్ణంగా వారికీ ఉపయోగపడే వాతావరణాన్ని ఇవ్వడానికి



డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సముఖంగా ఉన్నారు.. సినిమా రేట్ల విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎన్టీవీకి వెల్లడించారు.